హైదరాబాద్ వార్త



# కుంగిన రోడ్డు

### 10 అడుగుల మేర గుంతలో పడిపోయిన టిప్పర్

### హిమాయత్‌నగర్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం





హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త : నగరంలో ఇటీవల తరచూగా రోడ్లు కుంగిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల గోషామహాల్‌లో రోడ్డు కుంగి పోయి వాహనాలు అందులో పడిపోయిన సంగతి తెలిసిందే. అలాంటి ఘటనే హిమాయత్ నగర్‌లో శనివారం చోటుచేసు కుంది. హిమాయత్‌నగర్‌లో నిత్యం రద్దీగా ఉండే స్ట్రీట్ నెం.5లోని రోడ్డులో ఉన్నపళంగా రోడ్డు ఒక్కసారిగా కుంగిపోయిన ఉదంతం చోటు చేసుకుంది. ఓ టిప్పర్ అదుపు తప్పి ఆ గుంతలో పడి పోయింది. ఈ ఘటనలో వాహనం డ్రైవర్, ఇద్దరు కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌కు క్లియర్ చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు

యూసుఫ్‌గూడ, జనవరి 28, ప్రభాతవార్త : మోతీనగర్ కమ్యూనిటి హాల్‌లో ఆదివారం పెద్ద ఎత్తున శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద స్వామి వారి ఆశీర్వాదాలతో స్వస్తిశ్రీ చాంద్రమాన శుభకృత నామసంవత్సర మాఘశుద్ధి అష్టమి, ఆదివారం ఉదయం గంటలు 7:30నిమిషాలకు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద స్వామి వారి అనుగ్రహంతో మోతీనగర్‌లోని శంకరమఠం నుండి (శోభాయాత్ర) ఊరేగింపు ప్రారంభమయి మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వరకు జరగనుందని కోఆర్డినేటర్, శ్రీనివాస కళ్యాణం ట్రస్ట్ కోఆర్డినేటర్, మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు నలమాల్పు అంజిరెడ్డి, తెలిపారు. ఉదయం 10గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చినప్పటినుంచి అర్చ కులతో కనుల పండుగగా శ్రీశ్రీనివాస కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించాలని కోరారు. ఇందుకు గాను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో అన్నిరకాల ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు.

## టిటిడి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



రథసప్తమిన పురవీధుల్లో రథంలో ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమ్మేత శ్రీవేంకటేశ్వరస్వామి

నాంపల్లి, జనవరి 28 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానములు, హైదరాబాద్ ఆధ్వర్యంలో లిబర్టీ వద్దనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో రథసప్త మి పండుగను పురస్క రించుకొని శనివారం ఉదయం నుండి రాత్రి వరకు హైందవ సంప్రదాయమైన సూర్య నారాయణస్వామి వారిని స్మరించుకోవడం, రథసప్తమి-సూర్యోపాసన విశేష పూజాది కార్యక్రమాలు ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం 6.30గంటల నుండి ప్రారంభమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవానికి పురవీధుల్లో హాజరైన అశేషప్రజానీకం, స్వామివారి భక్తుల గోవింద, గోవింద నామస్మరణం మారుమోగుతుండగా స్వామివారిని పురవీధుల్లో ఊరేగించడం జరిగింది. ఈ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. రథోత్సవం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాల వితరణ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వేదపండితులు, పూజారులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. టిటిడి ఏఈఓ జగన్‌మోహనాచారి, కృష్ణయ్య తదితర సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## ట్యాంక్‌బండ్‌పై కొత్త అందాలు



ట్యాంక్‌బండ్‌పై మొక్కల కుండీలకు రంగులు అద్దుతున్న దృశ్యం

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త : ట్యాంక్‌బండ్‌కు కొత్త అందాలు అలుముకుంటున్నాయి. మంత్రి కెటిఆర్ ఆదేశాలతో జంటనగరాల ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్న ట్యాంక్‌బం డ్‌కు సరికొత్త అందాలను హెచ్‌ఎండిఎ చేకూస్తు న్నది. సిఎం కెసిఆర్ హరితహారం స్ఫూర్తిగా ట్యాంక్‌బండ్‌పై సందర్శకులకు మరింత ఆహ్లాదాన్ని ఆనందాన్ని కల్పించేం దుకు మెట్రోపాలిటన్ కమి షనర్ అర్వింద్‌కు మార్ పర్యవేక్షణలో హెచ్‌ఎండిఎ కొన్ని ప్రత్యేక చర్యలు చేపడుతున్నది.

## ఆకట్టుకున్న రోషిణీ భరత్ నాట్యం



చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరం వద్ద ముంబాయికి చెందిన రోషిణి భరత నాట్యం ప్రదర్శన చేస్తున్న దృశ్యం

చార్మినార్, జనవరి 28 ప్రభాతవార్త : రథ సప్తమి సందర్భంగా శనివారం రాత్రి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరం వద్ద ముంబాయికి చెందిన రోషిణీ భరత నాట్యం ప్రదర్శన జరిగింది. రోషిణీ భరత నాట్యం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం రోషిణీ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. మందిరం ట్రస్టీ శశికళ ముంబాయికి చెందిన రోషిణీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరం ట్రస్టీ శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు.

### విద్యార్థులకు రోడ్డు భద్రతలపై అవగాహన అవసరం : ట్రాఫిక్ ఏసిపి

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు భద్రతలను తూచా తప్పకుండా పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసిపి శంకర్ రాజ్ సూచించారు. శనివారం పికెట్‌లోని కేంద్రియ విద్యాలయం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేసే వారు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్ తీసుకోవాలన్నారు.

## జల్‌పల్లిలో ఉచిత వైకుంఠ రథం ప్రారంభం

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: నగర శివార్లలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో వైకుంఠ రథాన్ని శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మున్సిపాలిటీకి చెందిన రూ.17 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత వైకుంఠ రథాన్ని స్థానిక మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాదితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల చివరి మజిలీ ఘట్టం ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా సాగడానికి ఉచితంగా వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వసంత, యూసుఫ్ పటేల్, అహ్మద్ కసాది, షేక్ అఫ్జల్ పాల్గొన్నారు.

# మెట్రో స్టేషన్ల నుంచి ఫీడర్ సర్వీసులు

### 57 మెట్రోస్టేషన్లలో బస్సులు నడిపేలా ఆర్టీసి చర్యలు

### స్టేషన్ నుంచి 10-15కిలోమీటర్లు రాకపోకలకు ప్రణాళికలు

### ఇప్పటికే ఐటీ కారిడార్‌లో సైబర్‌లైన్ మినీ బస్సులు ప్రారంభించిన ఆర్టీసి



హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: గ్రేటర్‌లో ప్రతి మెట్రో స్టేషన్ నుంచి ఫీడర్ సర్వీసులు నడిపేలా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటుంది. 57 మెట్రో స్టేషన్ల నుంచి 10-15 కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక ఫీడర్ సర్వీసులు నడిపించేలా రూట్‌మ్యాప్‌లు సిద్ధం చేస్తుంది. ఎల్‌బినగర్, నాగోల్, ఉప్పల్, సికింద్రాబాద్,ఎంజిబిఎస్, మియాపూర్, అమీర్‌పేట్, కేపీహెచ్‌బి, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు ప్రాంతాలతోపాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే మెట్రోస్టేషన్ల నుంచి సమీప కాలనీలు, బస్తీలకు ఫీడర్ బస్సులు నడిపితే ప్రయాణికుల రద్దీ మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో రెండింటా పెరిగే అవకాశం ఉంటుందని ఆర్టీసి భావిస్తుంది. మెట్రోస్టేషన్ల నుంచి ప్రయాణికులు బయటకు రాగానే ఆర్టీసి బస్సులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసి ఉన్నతాధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లో 2600బస్సుల్లో రోజు 21-22 లక్షలమంది ప్రయాణికులు ఉరాకపోకలు సాగిస్తుండగా .మెట్రో రైల్లలో 4.20లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మెట్రో అర్టీసీ బస్సుల మధ్య ఫీడర్ బస్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రెండింటా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని ఆర్టీసి ఉన్నతాధికారులు చెబుతున్నారు.

**ఫీడర్ సర్వీసులుగా వజ్ర బస్సులు..** మెట్రో స్టేషన్ల నుంచి సమీప ప్రాంతాలకు వజ్రబస్సులను ఫీడర్ బస్సులుగా మార్చి నడిపేలా ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. వజ్ర బస్సులు చిన్నవిగా ఉండటంతో ట్రాఫిక్‌లో వేగంగా వెళ్లడంతో సమీపప్రాంతాలకు తక్కువ సమయంలో చేరుకుంటాయి. మెట్రో, ఆర్టీసి ప్రయాణించేలా ఉమ్మడిగా పాస్‌లు, కార్డులు అందుబాటులోకి తెస్తే ప్రయాణికులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అధికారులు చెబుతున్నారు. అలాగే ప్రతి మెట్రో స్టేషన్ సమీపంలో బస్‌స్టాప్‌లు ఆధునీకరిస్తున్నారు. మెట్రో స్టేషన్లవద్ద ప్రైవేట్ వాహనాలు నిలపకుండా ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ఆర్టీసి చర్యలు తీసుకుంటుంది. కాగా గ్రేటర్‌లో మొత్తం 2800ఆర్టీసి బస్సులు ఉండగా రోజూ రోడ్లపైకి 2600వస్తున్నాయి.

**ఐటికారిడార్‌లో సైబర్‌లైన్ మినీ ఏసీ బస్సులు..**

ఓవైపు మెట్రో స్టేషన్ల నుంచి కాలనీలకు బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటూనే ఐటీ ఉద్యోగులకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కోసం ఇటీవల ప్రత్యేకంగా డిజైన్ చేసి సైబర్‌లైనర్ ఏసీ మినీబస్సులను ప్రారంభించింది. 18 సీట్ల సామర్థ్యం గల ఈసైబర్ లైనర్ బస్సులు మెట్రోను అనుసంధానం చేస్తూ రాయదుర్గం నుంచి వేవ్‌రాక్, జీఎం ఆర్, డిఎల్‌ఎఫ్,ఏరియాల్లో నడుపుతుంది. ప్రస్తుతం వీటిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించగా మరికొన్నింటిని అందుబాటులోకి తేనున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు.

## జాతీయ లోక్‌అదాలత్‌పై సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లో సమావేశం

### సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి



సమావేశంలో పాల్గొన్న పాపిరెడ్డి, కుశ, రాధికజైశ్వాల్ తదితర జడ్జిలు

నాంపల్లి, జనవరి 28 ప్రభాతవార్త : ఫిబ్రవరి 11 ఆదివారం జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌పై సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్ లో మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడి జాన్సన్, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్‌లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లోని జ్యుడీషియల్ ఆఫీసర్లతోపాటు బ్యాంకు, ఫైనాన్సియల్ ఇన్స్‌ట్యూట్స్ ప్రతినిధులు, న్యాయవాదులు, పోలీసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని, అధికసంఖ్యలో కేసులు పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని, పెండెన్సీ సాధ్యమైనంత తగ్గించుకోవడానికి లోక్‌అదాలత్ చాలా ఉపయోగపడుతుందని, ప్రతీఒక్క ఆఫీసర్ అధికసంఖ్యలో కేసులని పూర్తయ్యేలా చూడాలని సూచించారు. తమ తమ కోర్టుల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్ల వారితో సమావేశాలు నిర్వహించి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, రాజీ చేసుకోదగిన కేసులను వీలైనంత వరకు పోలీసులు డిస్పోజ్ చేసేలా చూడాలని చెప్పారు. బ్యాంకు, ఫైనాన్సియల్ ఇన్స్‌టిట్యూషన్స్ ప్రతినిధులతో పాపిరెడ్డి మాట్లాడుతూ ఎక్కువశాతం ఎన్.ఐ యాక్ట్ కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ చాలా మంచి వేదికని, సాధ్యమైనన్ని కేసులను త్వరగా, సులభంగా పరిష్కరించుకోవచ్చునని, సత్వర న్యాయం లభిస్తుంది కాబట్టి సమయం, డబ్బు చాలావరకు ఆదా అవుతుందన్న విషయాలపై అవగాహన కల్పించారు. బ్యాంక్, ఫైనాన్సియల్ ఇన్స్‌టిట్యూట్‌లు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యధిక కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని చెప్పారు. ఎన్.ఐ యాక్ట్ కేసులలో వారెంట్ పెండింగ్‌లో ఉన్న కేసులపైనా తగిన చర్యలు చేపట్టాలని చివరిగా పాపిరెడ్డి పోలీసులను కోరారు.

### విఎంహోమ్‌లో విద్యార్థుల మధ్య కొట్లాట

## ఓ విద్యార్థి బలవన్మరణం

### ఆందోళనకు దిగిన విద్యార్థి బంధువులు



బంధువులతో మాట్లాడుతున్న ఏసీబీ శ్రీధర్‌రెడ్డి (ఇన్‌సెట్‌లో) ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

ఎల్.బి.నగర్ జనవరి 28 ప్రభాతవార్త: విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాటతో ఓ విద్యార్థి మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ విఎంహోమ్‌లో పదో తరగతి చదువుతున్న హరినాయక్ అనే విద్యార్థి కర్మన్‌ఘాట్‌లోని నిర్మాణస్య ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే పాఠశాలలోని విద్యార్థుల మధ్య జరిగిన గొడవే విద్యార్థి ఆత్మహత్యకు కారణమని సమాచారం. శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో హరినాయక్ పాఠశాలలో కనిపించకపోవడంతో పాఠశాల నిర్వాహకులు విద్యార్థి బంధువులకు సమాచారం అందించారు. అయితే శనివారం విద్యార్థి హరినాయక్ కర్మన్‌ఘాట్ ప్రాంతంలోనే ఓ చెట్టుకు ఉరివేసుకొని కనిపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న విద్యార్థి బంధువులు శనివారం విఎంహోం పాఠశాలకు వచ్చి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. హరినాయక్ మరణానికి పాఠశాల నిర్వాహకులే కారణమని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు. రాత్రి నుంచి విద్యార్థి కనపడకుండా పోతే పోలీసులకు పిర్యాదు ఎందుకు చెయ్య లేదని, ఆత్మహత్య పట్ల ప్రిన్సిపల్‌పై, తోటి విద్యార్థులపై విచారణ జరిపి ఘ టనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బంధువుల ఆందోళనతో వియంహోమ్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. దీంతో సరూర్‌నగర్ పోలీసులు భారీ ఎత్తున పోలీసులు చేరుకుని బందొబస్తు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న రాచకొండ ఓఎస్‌డి మహేష్, డిసిపి క్రైమ్ మురళీధర్, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, వనస్థలిపురం ఏసిపి పురుషోత్తంరెడ్డిలు వియంహోమ్‌కు చేరుకుని బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోనికి తీసుకవచ్చారు. సోసియల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్స్ గిరీష్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డిలు హరి బంధువులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.

### ఉచితంగా పుస్తకాలు, పరీక్షల ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఆర్యవైశ్య సంఘాలు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు ఉచితంగా అందజేశాయి. సన్మానాలకు చేసే ఖర్చు బదులు పేద విద్యార్థుల కోసం పుస్తకాలతో పాటు స్టేషనరీ ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందించిన మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల ఆర్యవైశ్య సంఘాల వారు పెద్దఎత్తున పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి



కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: అనుమానస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ.యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్తాన్ జైపూర్‌కు చెందిన మహేందర్ కుమార్ 29, పొట్టకూటి కోసం 3 సంవత్సరాల క్రితం నగరానికి వలసవచ్చి బోయిన్‌పల్లి సత్య సాయి ఎన్‌క్లేవ్‌లో తోటి కార్మికులతో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. ఈ నెల 27న పనికివెళ్లి ఇంటికి వచ్చి పడుకున్నాడు. 28న ఉదయం టిఫిన్ చేసేందుకు తోటి కార్మికుడు జితేందర్ మహేందర్ కుమార్‌ను లేపేందుకు ప్రయత్నించాడు. అతను నిద్రలో నుంచి లేవకపోవడంతో అనుమానం వచ్చి సమీపంలోఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. వైద్య పరీక్షల నిర్వహించగా అతను అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. అతని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డెక్కల్ మాల్ 30 శాతం కూల్చివేత



అగ్నిప్రమాదానికి గురైన భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రామ్‌గోపాల్‌పేట్ మినిస్టర్ రోడ్డు ప్రధాన రోడ్డు మార్గం లోని డెక్కన్ మాల్ భవనం అగ్నిప్రమాదం ఘటనలో దెబ్బతిన్న భవనాన్ని కూల్చి వేస్తుండగా 6వ అంతస్థులో ఉన్న సిమెంట్ పెల్లలు క్రేన్ డ్రైవర్ కూర్చుండే గ్లాస్ పైన పడిపోవడంతో శనివారం సాయంత్రం వరకు పనులకు అంతరాయం కలిగింది. క్రేన్ డ్రైవర్ సెఫ్టీ కోసం ఏర్పాటు చేసిన పగిలిన గ్లాసను తొలగించి నూతన గ్లాసను బిగించడంతో శనివారం సాయంత్రం నుంచి పనులు కొనసాగాయి. కూల్చివేతలు 30 శాతం పూర్తైనట్లు జిహెచ్‌ఎంసి అధికారులు తెలిపారు.

## హైటెక్స్‌లో పెటెక్స్-2023 అదరహో

### సందర్శకుల మనసు దోచుకుంటున్న పెంపుడు జంతువులు, పక్షులు



గచ్చిబౌలి, జనవరి 28 ప్రభాతవార్త : మాదాపూర్‌లోని హైటెక్స్‌లో కొనసాగుతున్న పెటెక్స్-2023 ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. శుక్రవారం ప్రారంభమైన ఈ ప్రదర్శన ఆదివారం వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది. శనివారం వారాంతపు సెలవు కావడంతో పెటెక్స్ ప్రదర్శనకు సందర్శకులు భారీ ఎత్తున విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పెంపుడు జంతువులు, పక్షులను వీక్షించారు. దీంతో పాటు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఫిష్ అక్వేరియం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్టాళ్ల నిర్వాహకులు సందర్శకులకు పెంపుడు జంతువులకు సంబంధించిన ఆహార పదార్థాలు, వాటి సంరక్షణ చర్యలు, జాగ్రత్తల మీద అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో 50 రకాలకు చెందిన దాదాపు 500 శునకాలు, 120కి పైగా పిల్లులు, ఆక్వా జోన్‌లో 700రకాలకు చెందిన చేపలు, పక్షులను ప్రదర్శించారు. ఆదివారం చివరిరోజు కావడంతో పెటెక్స్‌లో ఏర్పాటు చేసిన అక్వేరియంలో దాదాపు 45లక్షల విలువ గల చేపల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



పెటెక్స్ ప్రదర్శనలోని స్టాళ్లలో కొలువుదీరిన పెంపుడు జంతువులు, పక్షులు

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి మంత్రి శ్రీకారం



వాసవి మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ కాలనీ సమీపంలోని ఆర్‌సిఐ రోడ్డు పక్కన సర్వే నెంబర్ 124లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ జరిగింది. ఆర్యవైశ్య సంఘాల అభ్యర్థన మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ధాతునగర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న తన క్యాంపు కార్యాలయం పక్కనే ఆర్‌సిఐ రోడ్డు, హనుమాన్ దేవాలయానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని శ్రీ వాసవి మాత ఆలయ నిర్మాణానికి కేటాయించారు. ఈ నేపథ్యంలో బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి స్థానిక మేయర్ ముడావత్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, మహిళలతో కలిసి వాసవి మాత ఆలయానికి శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీ, నాదర్‌గుల్ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు మిట్టా శ్రీనివాస్‌గుప్త, తొనుపునూరి శ్రీనివాస్ గుప్త, ఆకుల చంద్రశేఖర్ గుప్త, వంగాల ఓంకారం గుప్త, మండల సంఘం మహిళాధ్యక్షురాలు మంచెన లక్ష్మీ ప్రేమ్‌కుమార్ గుప్త, మీర్‌పేట్ సంఘం మహిళాధ్యక్షురాలు యాద సంతోషి గోపాల్ గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపులుసు శ్రీరామచంద్ర మూర్తి గుప్త, కోశాధికారి ఇరువెంటి సురేష్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారం సురేష్‌గుప్త, కూర రమేష్‌గుప్త, మేడిశెట్టి కృష్ణగుప్త, పోల శ్రీనివాస్‌గుప్తలతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య కుటుంబాల వారు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న



మోండాలోని కోనేరు విధిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్,జనవరి 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రంతాల్లో నెలకొన్న సమస్యలను దశాల వారిగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. సికింద్రాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయం, కోనేరు వీధి ప్రాంత వాసుల సౌకర్యార్థం రూ.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బోర్‌వె ల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడు తూ కోనేరు వీధిలో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్న కళ్యాణ మండప నిర్మాణానికి, భక్తులకు స్థానికులకు ఉపయోగపడే విధంగా బోర్‌వెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వై.నర్సా రెడ్డి, ఆలయ ఈఓ సత్యమూర్తి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు సి.సంతోష్ యాదవ్, తేజ్‌పాల్, బత్తుల నారాయణ, కాశిరెడ్డి, నివేదిత, నాగినేని సరిత, పిట్ల నాగేశ్, అజయ్, దశరి కర్ణకుమార్, భాస్కర్ ముదిరాజ్,నరేశ్, మురళీ యాదవ్, నవీన్, జగ్గం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల తొలగింపునకు చర్యలు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతన్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, జనవరి 28, ప్రభాతవార్త : సనత్‌నగర్‌లోని ఎల్‌ఐజి క్వార్టర్స్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న ఇనుప విద్యుత్ స్తంబాలను తొలగించి నూతనంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొఆన్కనరు. శనివారం ఎల్‌ఐజి క్వార్టర్స్‌లోని పార్క్‌లో స్థానిక ప్రజలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న ప్రతీ సమస్యను దశలవారిగా శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ప్రజా అవసారలకు అనుగుణంగా మౌలిక సదుపాయలు కల్పించి సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, జోనల్ కమీషనర్ రవికిరణ్, డిజి మోహన్‌రెడ్డి, ఈఈ ఇందిర, వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, టౌన్ ఎలక్ట్రికల్ డిఈ సుధీర్, ప్లానింగ్ ఏసీపీ రమేష్, తహసిల్దార్ విష్ణుసాగర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సంతోష్, కాలనీ ప్రతినిధులు రాజేష్, కోటేశ్వరరావు, రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేడుకలు నిర్వహిస్తాం



వెంకటగిరిలో 33వ సరస్వతి మాతా వార్షికోత్సవ వేడుకల్లో పూజల్లో పాల్గొన్న భక్తులు

యూసుఫ్‌గూడ, జనవరి 28, ప్రభాతవార్త : యూసుఫ్‌గూడ, వెంకటగిరిలోని జగన్నాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతి మాతా 33వ వార్షికోత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈవేడుకలను ఎంతో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చుట్టుప్రక్కల ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి శ్రీవీరాంజనేయ స్వామి కమిటి సభ్యులు కె. సుదర్శన్ రావు, ఏ శ్రీశైలం యాదవ్, జ్ఞానేశ్వర్, పులిరామ్, బదుగు సతీష్, వేణు, రామాంజనేయులు, చారి, నాగరాజు, సరస్వతి మాతా కమిటి సభ్యులు ప్రపుల్‌కుమార్, దిగాంబర్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ల మార్పిడిపై వర్క్‌షాప్

నిజాంపేట్, జనవరి 28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మమతా అకాడమీ ఆఫ్‌మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో శనివారం మోకాళ్ళ మార్పిడిపై ప్రత్యక్ష శస్త్ర చికిత్స, వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో నిపుణులైన సర్జన్లు తమ అనుభవాలను, శస్త్ర చికిత్సల పురోగతిపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ యన్‌రాజు మాట్లాడుతూ ఇటవలీ కాలంలో మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి, చలనశీలతను పునరుద్ధరించడానికి పూర్తి మోకాలి మార్పిడి ప్రముఖమైనది. సాంకేతిక పరంగా మరిన్ని ఆవిష్కరణలు తీసుకురావడంతో మోకాలి ఆర్థ్రోప్లాస్టిలో ప్రస్తుత పురోగతులు ఇంప్లాంట్ పొజిషనింగ్, లింబ్ అలైన్‌మెంట్, ఇంప్లాంట్ సైజింగ్, తగ్గిన మృదు కణజాల నష్టంలో మెరుగైన ఖచ్చితత్వాని కలిగిస్తాయి. ఈ వర్క్‌షాప్ తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ, ఆర్థోపెడిక్ సౌత్ ఇండియన్ స్టేట్స్, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సమన్వయంతో జరిగింది. ఈ కార్యక్రమంలో టీ.ఓ.ఎస్.ఏ అధ్యక్షుడు డా.జి.వి.ఎస్. మూర్తి, టీ.సి.ఓ.ఎస్ అధ్యక్షుడు డా.అల్వాల్ రెడ్డి, ఓ.ఎ.ఎస్.ఐ.ఎస్ అధ్యక్షుడు డా.ఎస్.ఎస్.రెడ్డి, మమతా ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## ఇంటర్న్‌షిప్‌లు అందించేందుకు ఆసక్తిగా ఉన్నాం

ఎన్‌ఆర్‌ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్




సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్, రామ్మోహన్‌రావు

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందించేందుకు ఎన్‌ఆర్‌ఎస్‌సి ఆసక్తి కనబరుస్తుందని డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ అన్నారు. ఈమేరకు శనివారం ఇబ్రహీంబాగ్‌లోని వాసవి కళాశాలలో ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సు - మెషిన్ ఇంటలిజెన్స్ ఫర్ జియోఅనలిటిక్స్ అండ్ రిమోట్ సెన్సింగ్ (ఎమ్ఐజిఏఆర్ఎస్-2023) కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సదస్సు వల్ల దేశంలోని వివిధ రంగాల్లో ప్రయోజనం పొందుతున్నాయని వివరించారు. జర్మనీ, న్యూజిలాండ్ మెక్సికో, ఫిన్‌లాండ్ తదితర దేశాలకు చెందిన నిపుణులను కలిసి ఈతరహా సదస్సును నిర్వహించడంలో చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రెసిడెంట్ పి.రామ్ మోహన్‌రావు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బోధన, బోధనేతర సిబ్బందిని అభినందించారు. భవిష్యత్ ఇంజనీర్లు దేశానికి ప్రశంసలు తీసుకురావడానికి జియోఅనలిటిక్స్,రిమోట్ సెన్సింగ్‌లోని అత్యాధునిక సాంకేతికతలను తరగతి గదుల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్‌వి రమణ, ప్రొఫెసర్ అలెజాండ్రో, ప్రొఫెసర్ దయాసాగర్, ప్రొఫెసర్ ఆవిక్‌భట్టాచార్య, రామరావు, తివ్రేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యాసిడ్ తాగి మృతి

చార్మినార్, జనవరి 28 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి యాసిడ్ మృతి చెందిన సంఘటన పాతబస్తీ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రియాంక కథనం ప్రకారం.. బహదూర్‌పురకు చెందిన మహ్మద్ ముజీబుద్దీన్ (24) వివాహం రెండు సంవత్సరాలు క్రితం కిల్వత్ ప్రాంతానికి చెందిన ఓ యువతితో జరిగింది. కాగా కొద్ది రోజులలో మహ్మద్ ముజీబుద్దీన్ దుబాయి వెళ్ల వలసి ఉంది.గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో మహ్మద్ ముజీముద్దీన్ బాధ పడుతున్నాడు.ఈ నెల 27వ తేదీ శుక్రవారం సాయంత్రం మహ్మద్ ముజీబుద్దీన్ కిల్వత్‌లో ఉంటున్న భార్య వద్దకు వచ్చాడు.భార్యతో మాట్లాడిన కొంత సమయం తర్వాత మహ్మద్ ముజీబుద్దీన్ తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌ను తాగాడు.చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ముజీబుద్దీన్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముజీబ్ శనివారం సాయంత్రం మరణించాడు. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ గూటికి చేరిన ఆర్యవైశ్య సంఘాల నాయకులు



సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన పలు ఆర్యవైశ్య సంఘాల నేతలు, మహిళా నాయకురాళ్లు పెద్దసంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోనున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయం సమీపంలో జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ వ్యవహారాల కమిటీ ప్రధాన కార్యదర్శి తేరేటిపల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, కూర రమేష్ గుప్త, మిట్టా శ్రీనివాస్ గుప్త, అన్నారం సురేష్, యాద గోపాల్, మండల ఆర్యవైశ్య సంఘం మహిళాధ్యక్షురాలు మంచెన లక్ష్మీ ప్రేమ్‌కుమార్ గుప్తలతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, మహిళలు మంత్రి సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి : కొంతం దీపిక



మోండా డివిజన్ ఆదయ్య నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 28 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని మోండా కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం డివిజన్‌లోని సాంబమూర్తి నగర్, ఆదయ్య నగర్, టకార బస్తీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : బండకార్తీకరెడ్డి



డీజీపీ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి

తార్నాక, జనవరి 28 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, మహిళా కమీషన్ సెక్రటరీకి వేరువేరుగా లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్తికరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి గవర్నర్ పై విచక్షణ మరిచి రాజకీయలబ్ధి కోసం అనుచిత వాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. మహిళలంటే ఆయనకు విలువలేదన్నారు. సీఎం కేసీఆర్ స్పందించి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా విజయగణపతి ఆలయ వార్షికోత్సవం



గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

తార్నాక, జనవరి 28 ప్రభాతవార్త: మల్లాపూర్‌లోని మేఫ్లవర్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన విజయగణపతి వార్షికోత్సవ వేడుకల్లో కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు కార్పోరేటర్‌ను శాలవాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వేణు, కృష్ణ, భాస్కర్ రావు, పీఆర్ ప్రవీణ్, మారుతీరావు, రఘు, యాదగిరి, శ్రవణ్ పాల్గొన్నారు.

## పితృ వియోగంలో ఉన్న పవన్‌కు తీగల పరామర్శ



సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: పితృ వియోగంలో ఉన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్‌ను శనివారం మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పరామర్శించారు. మామిడిపల్లికి వచ్చిన ఆయన పవన్ తండ్రి యాతం యాదయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పవన్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి, అల్మాస్‌గూడ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, గుర్రంగూడ బిఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు : ఎమ్మెల్యే బేతి



రామంతాపూర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : రామంతాపూర్ సాబేరాకాలనీలో రూ.పది లక్షల వ్యయంతో చేపడుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఓఆర్ఆర్ ఫేజ్ -2 కింద కొత్త మంచినీటి పైప్‌లైన్ పనులు మంజూరు అయినట్లు తెలిపారు. రామంతాపూర్ భగాయత్ పరిధిలోని అన్ని ప్రాంతాలలకు మంచినీటి వసతి కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కెసిఆర్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మంచినీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, పడిగం నగేష్, శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, గొలుసుల స్వామి, రాచందర్ పాల్గొన్నారు.

## వైభవంగా సెయింట్ జోసెఫ్ కళాశాల 8వ స్నాతకోత్సవ వేడుకలు

నాంపల్లి, జనవరి 28 ప్రభాతవార్త : విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను, గత అనుభవాలను చక్కని గుణపాఠంగా తీసుకొని వాటిని ధైర్యంగా అధిగమిస్తూ ముందుకెళుతూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సన్‌స్టోన్ వ్యవస్థాపకుడు, సిబిఓ అంకుర్‌జైన్ సూచించారు. ఈరోజు పట్టాలు అందుకుంటున్న విద్యార్థులను కరోనా బ్యాచ్‌గా సంభోదిస్తూ గత మూడేళ్లల్లో తాము ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను గుర్తుపెట్టుకొని సాగాలని కోరారు. బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్‌లోని రాజాజీ సభగృహ వేదికలో శనివారం ఉదయం కింగ్‌కోఠిలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజి కళాశాల సిల్వర్‌జ్యూబ్లీ వేడుకలను పురస్కరించుకొని జరుగుతున్న డిగ్రీ పీజి విద్యార్థుల 8వ స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంకుర్‌జైన్, విశిష్ట అతిథులు ప్రొఫెసర్ శ్రీగణేష్, రెవరెండ్ వై.బాలసౌరి, గువ్వల ఆంథోని, కరెస్పాండెంట్ కె.మర్రెడ్డి, ప్రిన్సిపాల్ డా. డి.సుందర్‌రెడ్డి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి స్నాతకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించగా, ప్రిన్సిపాల్ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు తాము నేర్చుకున్న పరిజ్ఞానాన్ని సహవిద్యార్థులతో పంచుకోవడానికి కళాశాల ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచేవుంటాయని అన్నారు. అనంతరం కళాశాలలో కామర్స్, సైన్స్, మాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, మేనేజ్‌మెంట్, మాస్‌కమ్యూనికేషన్స్, సైకాలజీ తదితర విభాగాల్లో డిగ్రీ, పీజి పూర్తిచేసిన 675మంది విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సత్కరించి పట్టాలను అందజేసి శుభానందనలు తెలిపారు.

## యూకే వెళ్లే విద్యార్థులకోసం అవగాహన

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: యూకేలో ఉన్నతవిద్యఅభ్యసించాలనుకునే విద్యార్తుల కోసం ఈనెల 30న సోమాజిగూడలోని కార్యాలయంలో యూకే అడ్మిషన్స్ డే పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూనిఎక్స్‌పర్ట్ తెలంగాణ హెడ్ ఉమా తెలిపారు.ఈమేరకు సోమాజిగూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 30న నిర్వహించే ఈకార్యక్రమంలో విద్యార్థులు, తమ తల్లిదండ్రులు నేరుగా పాల్గొని అప్లికేషన్స్, వీసా రిక్రూట్‌మెంట్స్, స్కాలర్‌షిప్ ఆప్షన్, తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీలతో సంప్రదింపులు జరపవచ్చునని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఇంగ్లీష్‌లో మంచి మార్కులు కలిగిన విద్యార్థులు ఎటువంటి అర్హత పరీక్షలు లేకుం డా నేరుగా తమ సీటును సంపాదించవచ్చునని పేర్కొన్నారు. దీనికి 20కిపైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## భారంగా మారిన ఇంటి పన్నులు తగ్గించే వరకు కాంగ్రెస్ పోరాటం: చల్లా

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించే వరకు తమ పోరాటం ఆగదని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన కార్పొరేషన్‌లోని మైత్రిపురం కాలనీలో పర్యటించి స్థానిక సంక్షేమ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో కూడా లేని విధంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు అత్యధికంగా ఉన్నాయని అన్నారు. అయితే వీటిని తగ్గింపజేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నదని స ్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు చల్లా కవిత బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, కాలనీ అధ్యక్షుడు జంగయ్య, వైఎస్ఆర్ మూర్తి, వెంకటేశ్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ లీజును రద్దు చేసి ఆసుపత్రి విస్తరణ చేపట్టాలి

బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: నల్గొండ చౌరస్తాలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలోని హోటల్ లీజును తక్షణమే రద్దు చేసి ఆ స్థలంలో ఆసుపత్రి విస్తరణను చేపట్టాలని బిజెపి ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి చెందిన స్థలంలో లీజుపై నడుస్తున్న హోటల్‌లో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. మలక్‌పేట ఏరియా ఆసుపత్రికి ప్రతి రోజు పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారని, ఇలాంటి ఆసుపత్రిని మరింత విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్థలాలను గతంలో వా ్యపార అవసరాలకు కేటాయించారని, అయితే ప్రస్తుతం ఆసుపత్రికి పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అలాంటి లీజులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మలక్‌పేట ఏరియా ఆసుపత్రి ఆవరణలోని హోటల్ లీజును వెంటనే రద్దు చేసి ఆసుపత్రిని విస్తరణను చేపట్టాలని, లేకుంటే బిజెపి తరపున పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా కమ్యూనిటీ స్టాండర్డ్స్‌ని ఉల్లంఘించిన అకౌంట్‌లని వెంటనే బ్లాక్ చేయండి

టీఎస్ టీఎస్ చైర్మన్ పాటిమీది జగన్ మోహన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న జగన్ మోహన్‌రావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 28, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ గౌరవానికి భంగం కలిగించే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 18 ఫేస్‌బుక్ పేజెస్, 24 ట్విట్టర్ హ్యాండిల్స్, 4ఇన్స్‌టాగ్రామ్ అకౌంట్ల పూర్తి వివరాలతో 24 పేజీల ఫిర్యాదుని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ సంబంధిత అధికారులకు శనివారం టీఎస్ టీఎస్ చైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా కమ్యూనిటీ స్టాండర్డ్స్‌ని ఉల్లంఘించిన ఈ అకౌంట్‌లని వెంటనే బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇట్లాంటి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ అకౌంట్లపై సమగ్రమైన దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామి ఇచ్చారు.

## భార్యను హతమార్చేందుకు యత్నించిన భర్తకు రెండేళ్ల జైలు శిక్ష

పేట్‌బషీరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:భార్యను చిత్రహింసలకు గురిచేయడంతో పాటు ఆమెను హతమార్చేందుకు ప్రయత్నించిన భర్తకు రెండేళ్ళ జైలు శిక్షతో పాటు వంద రూపాయలు జరిమానగా మేడ్చల్ కోర్టు శనివారం తీర్పు వెల్లడించింది. పేట్‌బషీరాబాద్ ఎస్ఐరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాయంజల్ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం పాషాసలీం(48) మద్యానికి బానిసై తన భార్యను చిత్రహింసలకు గురిచేసేవాడు. ఈ క్రమంలో ఓ రోజు భార్యను కత్తితో పొడిచి హతమార్చేందుకు ప్రయత్నించిన సలీం పాషాను స్థానికులు అడ్డుకోవడంతో వారిపై దాడికి దిగాడు. తన భర్త నిత్యం చిత్రహింసలకు గురి చేస్తుండంతో విసుగు చెందిన భార్య పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని నిందితుడిని మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి బి.రమేష్ నేతృత్వంలో నిందితుడికి రెండేళ్ళ జైలు శిక్ష, వందబరూపాయల జరిమాన విధించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



పండిత్‌నెహ్రూనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, జనవరి 28, ప్రభాతవార్త : చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పండిత్ నెహ్రూ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్డును నిర్మిస్తున్న పనులు ప్రారంభం కావడంతో ఆపనులను కార్పొరేటర్ పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బస్తీల కాలనీలలో వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చాంద్ భాషా పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా ఉచిత సూర్య నమస్కారాల శిక్షణ



సూర్య నమస్కారాలు చేస్తున్న యోగాభ్యాసులు

పేట్‌బషీరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: మాఘమాసంలో వచ్చే విశేష పండుగల్లో రథసప్తమి(సూర్య భగవానుడి జయంతి) ఒకటని యోగా ట్రైనర్ కె.రవీందర్‌రాజు అన్నారు. రథసప్తమిని పురస్క రించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామలో నిసరోజిని గార్డెన్‌లో శివోహం యోగా రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో కె.రవీందర్‌రాజు శనివారం ఉచిత సూర్య నమస్కారాల యోగా శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రాజు మాట్లాడుతూ వ్యాయామాలలో అత్యంత ఉత్తమమైన వ్యాయామ ప్రక్రియ సూర్య నమస్కారాలని, ఈ వ్యాయామంతో కాలి వేళ్ళ నుంచి తల వెంట్రుకల వరకు శరీరంలోని అన్ని అవయమాలకు శక్తిని అందిస్తుందన్నారు. సూర్య నమస్కారాలు ప్రతి రోజు చేయడం వల్ల ఆ సూర్య భగవానుడి ఆశీస్సులతో మంచి ఆరోగ్యం, శరీర ఆకృతిని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యోగాభ్యాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకను వెలికితీయడానికి కృషి: శ్యాంసుందర్‌రెడ్డి



ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభిస్తున్న శ్యాంసుందర్‌రెడ్డి

మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామని దిల్‌సుక్‌నగర్ అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు కళాశాల ఆవరణలో ఫుడ్ ఫెస్టివల్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ రకాల వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ వీణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై బిజెపి నాయకుల ఫిర్యాదు

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త:గవర్నర్ తమిళసైపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సరూర్‌నగర్ పోలీసులకు బిజెపి నాయకులు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అని చూడకుండా గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

## ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు



విద్యార్థికి బహుమతి ప్రధానం చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

దుండిగల్,జనవరి28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసి కళాశాలల సంయుక్త సా ంప్రదాయ దినోత్సవ వేడుకశనివారం ఘనంగా జరిగాయి. క్లబ్ 64 ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు బతుకమ్మ, దాండియా, రంగోలి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్‌వాక్, డ్యాన్సులు, డీజే స్టెప్పులతో పాటు రాక్‌బాండ్, ఎండ్ల బండి, భోనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మన సంస్కృతి,సాంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వర్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా.జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### వాటర్‌వర్క్ జీఎం హరిశంకర్

సంజీవరెడ్డి నగర్, జనవరి 28, ప్రభాతవార్త : స్థానికంగా నెలకొన్న సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని వాటర్‌వర్క్స్ జీఎం ఎం.హరిశంకర్ పేర్కొన్నారు. శనివారం బహుజన్ సమాజ్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు దోరపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎస్సార్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో సర్వే నంబర్ 23 శ్రీనగర్ కాలనీ హరిజన స్మశానవాటికలోనికి గత కొద్ది సంవత్సరాల నుండి మురికినీరు వచ్చి సమాధులు ధ్వంసం అవుతున్నాయని, ఆ కనెక్షన్ రూట్ మార్చి స్మశానవాటిక స్థలంలో సమాధులు అపరిశుభ్రం కాకుండా కొత్త కనెక్షన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు హరిశంకర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్టు ప్రవీన్‌కుమార్, కాంగ్రెస్ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర్ కన్వీనర్ సోదారి ధర్మేందర్, యర్ర నగేష్, మునురాతి రామకృష్ణ, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు, ఆరోగ్య పరిరక్షణకు సైకిళ్లు ఎంతో అవసరం

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: ఆరోగ్య పరిరక్షణకు, కాలుష్య నివారణకు, సైకిళ్లు ఎంతో అవసరమని హైదరాబాద్ బైస్కింగ్ క్లబ్ చైర్మన్ డి.వి.మనోహర్, వరల్డ్ సైక్లింగ్ అధ్యక్షుడు గ్రాహం వాట్సన్‌లు తెలిపారు. ఆజాతిక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వరల్డ్ సైక్లింగ్ అలయన్స్ ఆధ్వర్యంలో శనివారం బేగంపేట్‌లో ఏర్పాటు చేసిన సైక్లింగ్ అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. చిన్న చిన్న అవసరాలకు బైక్‌లు, కార్లు ఉపయోగించకుండా సైకిళ్లను ఉపయోగిస్తే ఇంధనాన్ని పొదుపు చేయడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు, కాలుష్య నివారణకు ఉపయోగపడుతుం దన్నారు. ఈ అవగాహన సదస్సును తమ క్లబ్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ క్లబ్ ప్రతినిధులు కోపొండర్ దార్మిన్ షెట్టి, వాట్సన్, టి.సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఉత్సవాలు ప్రారంభం



బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 3 కాలనీలోని వెంకటక్వాజా (పిలిదర్గా)36వ ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయిన దర్గా

యూసుఫ్‌గూడ, జనవరి 28, ప్రభాతవార్త : బోరబండ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 3కాలనీలో వెంకట క్వాజా పిలిదర్గా 36వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి. మతసామరస్యానికి ప్రతీకగా రెండురోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను ట్రస్ట్ చైర్మన్ ఈ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగన్నునాయి. ఈవేడుకల కు పురస్కరించుకుని దర్గా పరిసరాలను ముస్తాబు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రికి 20రోజుల ముందు ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.రాజస్థాన్ అజ్మీర్ లోని హాజరత్ క్వాజా మొయినునుద్దీన్, చిస్తి తదనంతర కాలం నుంచి ఈపరంపరను కొనసాగిస్తున్నారు. ఆదివారం దర్గాకు గంధం అభిషేకంతో వేడుకలు ప్రారంభమవుతాయి. మంచి గందాన్ని ఒంటెలు గుర్రాలపై బోరబండ వీధుల్లో ఊరేగించి దర్గాకు సమర్పిస్తారు.

## వంజరి సంఘం భవన నిర్మాణానికి ఆహ్వానం



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను సన్మానిస్తున్న వంజరి సంఘం నేతలు

సికింద్రాబాద్, జనవరి 28 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్ వద్ద నిర్మించనున్న వంజరి సంఘం భవన నిర్మాణని జరిపే భూమిపూజలో పాల్గొనాలని కోరుతూ వంజరి సంఘం నేతలు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను ఆహ్వానించారు. సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో పద్మారావుగౌడ్‌ను కలిసి శాలువా కిప్పి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫిబ్రవరి 4న నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని సంఘం సభ్యులు కోరారు. వంజరి సంఘం ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ఎకరం స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలేరు నరేశ్, కొండారి వెంకటేష్, సాలేరు ముత్తయ్య, ప్రవీణ్, వెంకటేష్, పొత్నక్ సతీష్‌లు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్త బాలికకు చేయూత



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: అరుదైన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్య చికిత్సకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ఆపన్న హస్తం అందించారు. ఈ మేరకు బాలిక తల్లిదండ్రులకు రూ.2.25 లక్షల ఆర్థిక సాయం అందించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ సాయి బాలాజీ హోమ్స్ ఫేజ్-2కు చెందిన నీలం శ్రీను, సంధ్య దంపతుల కుమార్తె నీలం శ్రీనిక అరుదైన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మేయర్ పారిజాత, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరిసింహారెడ్డిలు శనివారం వారి నివాసానికి వచ్చి ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదే విధంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి సైతం కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆలిండియా కామర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మీట్



గెలుపొందిన జట్టుకు షీల్డ్ అందజేస్తున్న రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

తార్నాక, జనవరి 28 ప్రభాతవార్త: ఒ.యూ కాలేజ్ ఫర్ కమార్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా కామర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మీట్ శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువు, సరదాల మధ్య సమతూకం పాటించాలని సూచించారు. వాణ్యిజ్య శాస్త్ర విభాగాధిపతి సీనియర్ ప్రొ.డి. చెన్నప్ప మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు తోడ్పడుతాయన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అవలంబించుకోవాలని సూచించారు. కామర్స్ విధ్యార్థులకు ఎన్నో ఉపాది అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఎంకాం విధ్యార్థులు మొత్తం ఛాంపియన్స్ ట్రోఫిని కైవసం చేసుకున్నారు. గెలుపొందిన వారికి ట్రోఫిని రిజిస్ట్రార్ అందజేశారు. యూసీసీ అండ్ బిఎం విద్యార్థులు గరిష్ట బహుమతులను గెలచుకున్నారు.ఈ కార్యక్రమంలో మీట్ కన్వీనర్ ప్రొ.జి.నరేష్‌రెడ్డి, సీనియర్ ప్రొ.డి. శ్రీరాములు, బీఓఎస్ చైర్మన్ ప్రొ.వి.అప్పారావు, శ్రావణి, ఉమ తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కరీబ్ నవాజ్ చిస్తీ ఉత్సవాలు

యూసుఫ్‌గూడ, జనవరి 28, ప్రభాతవార్త : కెజిఎన్ నగర్‌లో శనివారం నుంచి కాజా కరీబ్ నవాజ్ చిస్తీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు ఈఉత్సవాలను నిర్వహించనున్నారు. శనివారం, ఆదివారం, సోమవారం మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు నగర నలుమాలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. 35వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం సందాల్ 29వతేది ఆదివారం శేఖ చిత 30వతేది సోమవారం కతేమ కురాన్, పూజలు నిర్వహించడంతో పాటు ప్రతిరోజు భక్తులకు అన్నదానం ఉంటుందని కమిటి అడ్వైజర్ మోయిన్ పటేల్ తెలిపారు. ఈవేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు కార్పొరేటర్ సబీహాగౌసుద్దున్, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్ పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో చోటా షరీఫ్, ఎమ్‌డి హుస్సేన్ అయిబ్‌ఖాన్, ఎక్బాల్ గౌస్, రహీమ్, జమీల్ కాద్రి, ఫయిన్, ఎమ్‌డి ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖలో డబ్బులను జమచేస్తే ఎన్నో ప్రయోజనాలు : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో పోస్టల్ లైఫ్ ఇన్సరెన్స్ పత్రాలను అందజేస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: పోస్టల్ శాఖ అమలు చేస్తున్న సుకన్య సంవృద్ధి, పోస్టల్ లైఫ్ ఇన్సరెన్స్ రికరింగ్ డిపాజిట్లు చేస్తే భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం బోయిన్‌పల్లి పోస్టుమాస్టర్ బాలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.డి.మేళాకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు బోయిన్‌పల్లి సర్కిల్‌లో పనిచేస్తున్న 10 మంది ఉద్యోగులకు జంపన ప్రతాప్ సొంత నిధులతో పోస్టల్ శాఖలో ఖాతాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ సిబ్బంది డేవిడ్, విష్ణువర్ధన్, శేషు, నాయకులు పెరుక మహేందర్, ముఖేశ్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రాణాలు బలి కావడానికి ప్రభుత్వమే కారణం: కార్పొరేటర్



వివరాలు వెల్లడిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త:అభం శుభం తెలియని విద్యార్థి నిండు ప్రాణాలు బలి కావడానికి పాఠశాల నిర్వాహకులు ప్రభుత్వమే కారణమని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్ ఆరోపించారు. సరూర్‌నగర్‌లోని విఎం హోమ్‌లో పదవ తరగతి విద్యార్థి హరినాయక్ ఆత్మహత్య చేసుకున్నాడు అనే విషయం తెలియడంతో కార్పొరేటర్ పాఠశాల వద్దకు వచ్చి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం రాత్రి విద్యార్థి కనిపించడం లేదని పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారని అందుకు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తల్లిదండ్రులు చెప్పినప్పటికీ పాఠశాల నిర్వాహకులు పట్టించుకోకుండా పట్టించుకోకపోవడం వల్లే నిండు ప్రాణాలు బలయ్యాయన్నారు. విద్యార్థుల మధ్య గొడవ జరిగితే నిర్వాహకులు ఏం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు ఉన్నప్పటికీ కనీసం పాఠశాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని పాఠశాలలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త:ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని దిమాస్టర్ మైండ్స్ స్కూల్లో శనివారం డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జోస్న, పాఠశాల ప్రిన్సిపాల్ నవ్య, అడ్మిన్ గౌరీ, అరుణ, పగుడాల శ్రీశైలం, వంగాల శ్రీకాంత్, పగిళ్ళ అంజి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

### సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త:ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఆర్కేపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ కోరారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ గోడవైపు చెత్త వేయకుండా పరిస్థితి సరిదిద్దాలని గోడవైపు మొక్కలు నాటడం, కొన్ని రోజులు చెత్త వేయకుండా సానిటరీ సిబ్బంది కాపలా ఉండడం కూడా జరిగిందన్నారు

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జంబూరీలో తెలంగాణకు పురస్కారాలు



కవితకు నివేదిక అందచేస్తున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బంది

ధర్నాచౌక్, జనవరి 28, ప్రభాతవార్త: రాజస్థాన్‌లో జరిగిన భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ జంబూరీ కార్యక్రమాలలో తెలంగాణకు అత్యధిక పురస్కారాలు వచ్చినట్లు రాష్ట్ర కార్యదర్శి మంచాల వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శనివారం స్టేట్ ఛీఫ్ కమీషనర్ మరియు జాతీయ గైడ్ కమీషనర్ అయిన ఎమ్మెల్సీ కవితకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి బృందం నివేదికను అందచేశారు. డిసెంబర్ లో మొట్టమొదటి సారిగా కర్నాటక రాష్ట్రంలో అంతర్జాతీయ కల్చరల్ జంబూరి జరిగిందని, దానిలో వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 50 వేల మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారని వారు కవితకు వివరించారు. రాజస్థాన్‌లో జరిగిన జాతీయ జెంబూరీ కార్యక్రమాలు జనవరి 4 నుండి 10 వరకు జరిగాయని, భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 30 వేల మంది బాల బాలికలు ఈ జెంబూరీ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ నుండి మూడు వందల మంది బాల బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారని, అక్కడ జరిగిన 22 ఈవెంట్స్‌లో 6 ఏ గ్రేడ్ అవార్డులు, 8 బి గ్రేడ్ అవార్డులు సాధించి తెలంగాణకు పేరు తీసుకువచ్చారని వివరించారు. దీనిపై స్పందించిన కవిత భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాల బాలికలకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణాకు మరిన్ని అవార్డులు వచ్చేందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్స్ ఆర్గనైజింగ్ కమీషనర్ అనంతలక్ష్మి, స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమీషనర్ జి.పరమేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పూరి గుడిసె దగ్ధం



బాధితునికి ఆర్థిక సహాయం అందిస్తున్న బంగారి ప్రకాష్

మెహిదీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. గుడిమల్కాపూర్ డివిజన్ బోజగుట్ట శివాజీనగర్‌లో రవి పూరి గుడిసె వేసుకొని తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఇతను ఉదయం ఇంటి పనులు ముగించుకొని పనికి వెల్లడంతో 10 గంటల సమయంలో గుడిసెలో విద్యుత్ షాక్‌తో మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధమవ్వడమే కాకుండా పక్కనే ఉన్నటువంటి లింగమ్మ గుడిసె సగంమేర ఖాళి పోయింది. మరో పక్కన ఉన్నటువంటి శంకర్ గుడిసెపై కప్పిన కవర్ సగం మేర కాళి బూడిదైయింది. విషయం గమనించిన స్థానికులు పక్కనే ఉన్నటువంటి నీటితో మంటలను అదుపుచేశారు. సంఘటన జరిగిన సమయంలో గుడిసెల్లో ఎవరు లేక పోవడంతో ప్రాణనష్టం తప్పింది. పూర్తిగా దగ్ధమైన గుడిసెలో నిత్యవసర సరుకులు, గృహోపకరణాలతో పాటు టీవి, రూ.50 వేల నగదుతో పాటు 2 తులాల బంగారం కాలి బూడిదైనట్లు రవి తెలిపారు. విషయం తెలుసుకున్న ఆసీఫ్‌నగర్ మండల తహశీల్దార్ ఫర్వీన్‌షేక్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ గుడిసె పూర్తిగా దగ్ధమైన రవి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని తహశీల్దార్ చేతుల మీదుగా అందజేశారు.

## బిఆర్ఎస్‌తోనే దేశంలో అనేక మార్పులు : పుస్తె శ్రీకాంత్



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్, మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాధాక్రిష్ణ,గడ్డం సత్యనారాయణ

చార్మినార్, జనవరి 28 ప్రభాత వార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్ అన్నారు. పాతబస్తీకి చెందిన బిజెపి మాజీ నాయకులు గడ్డం సత్య నారాయణ శనివారం పురానాపూల్‌లో పుస్తె శ్రీ కాంత్‌ను కలిశారు.ఈ సందర్భంగా పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ సమక్షంలో బిజెపి మాజీ నాయకులు గడ్డం సత్యనారాయణ బిఆర్ఎస్‌లో చేరనున్నారని తెలిపారు.బిఆర్ఎస్‌తోనే దేశంలో అనేక మార్పులు రానున్నాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొగల్‌పుర డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాక్రిష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చార్మినార్,జనవరి 28 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం ఘాన్సీబజార్ డివిజన్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిశారు.టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి సూర్య భగవన్ దేవాలయం ఘనంగా రథసప్తమి వేడుకలు



తిరుమలగిరి సూర్య భగవన్ దేవాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్.శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, జనవరి 28 ప్రభాతవార్త: రథసప్తమని పురస్కరించుకొని శనివారం కంటోన్మెంట్ తిరుమలగిరిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సూర్య భగవన్ స్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తో పాటు వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

**మంచినీటిని సరఫరా చేసిన శ్రీగణేష్..** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తిరుమలగిరిలోని సూర్య భగవన్ దేవాలయంలో శ్రీగణేష్ పౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో మంచినీటి కులాయిలు ఏర్పాటు చేశారు.



నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## వైభవంగా కరిగిరి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని సుప్రసిద్ధ శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివరం రథసప్తమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీమాన్ వెంకటేశ్వరాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన రథసప్తమి వేడుకలకు బిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, పలువురు పార్టీల నేతలు పాల్గొని పూజలు నిర్వహించారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**SITUATION VACANT**

★ WANTED DRIVERS FOR Goods Vehicle. Candidates residing near by Dilsukhnagar can apply. Contact : **Prem Sir 9849078999.**

(Ro.No.50533)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు

'ఇ' నిట్ నం.08/J1/IT/GHMC/2022-23 తేదీ: 27.01.2023. పనిపేరు: (2) సంవత్సరాలకు GHMC కు బల్క్ SMS యొక్క పుష్ సర్వీస్‌ల సరఫరా. అంచనా మొత్తం ECV- బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: ప్రారంభ తేదీ:30.01.2023 @ సా.04.00గం.లు. తొపైన. ముగింపు తేదీ: 13.02.2023 @ సా. 04.00 గం.లు. అధికారి పేరు, చిరునామా, సెల్ నం. అడిషనల్ కమిషనర్ కార్యాలయం (IT), 3వ అంతస్తు, సి.సి.కాంప్లెక్స్ భవనం, GHMC, లిబర్టీ సర్కిల్, హైదరాబాద్-1-500063. ఫోన్: 6309999458 deeit-ghmc@gov.in

సం/- అడిషనల్ కమిషనర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) GHMC.

DIPR.No.11939-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.01.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నం.17/ZCTO/CRZ/GHMC/2022-23, తేదీ: 28.01.2023, పని తరహా: GHMC చార్మినార్ జోన్ యందు అవసరమైన ప్రదేశాలలో 90 రోజుల కాలానికిగాను ఫుట్‌పాత్ ఆక్రమణలు/భవనముల కూల్చివేతల కోసం వాహనములతో సహా సిబ్బంది మరియు యంత్రాలను ఏర్పాటు చేయుట. అంచనా విలువ (రూ.లక్షలలో): 17.50. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ: 30.01.2023న మ.2.00గం.లు. బిడ్ల స్వీకరణకు చివరి తేదీ: 02.02.2023న మ.2.00గం.లు. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నం. శ్రీమతి ఎం.వి.రాధిక, ZCTO, CRZ,GHMC, హైదరాబాద్. ఫోన్ నం.8008102048. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in పై చూడవచ్చును. గమనిక: టెండరు ప్రకటన తేదీ తరువాత 1% EMD మొత్తం పొందుట జరుగుతుంది.

DIPR.No.11927-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.01.2023 సం/- ZCTO, CRZ, GHMC.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**Ist Floor, Triveni Complex, Abids, at Hyderabad**
**O.A.No. 312 OF 2022**

BETWEEN:
**IDBI Bank Limited,** Branch: Kukatpally, Hyderabad, represented by its Manager ...**Applicant**

And

**1. M/s. Fitness 3 Body Mind and Soul & 1. Managing Partner Mr. Bodrai Ramanjaneyulu** ...**Defendants**

**SUMMONS BY WAY PAPER PUBLICATION**

To
**1. M/s. Fitness 3 Body Mind and Soul, M/s. Fitness 3 Body Mind and Soul** Shop No.11, Ground Floor, Pragathi Nagar, Dist. Medchal-Malkajgiri, HYDERABAD - 500090 (TS)
**2. Managing Partner 1. Mr. Bodrai Ramanjaneyulu** S/o. Bodrai Beerappa, H.No.13-5-131, V.Rama Rao Nagar, Near Saibaba Temple, Balanagar, Ranga Reddy District, HYDERABAD - 500018 ...**Defendants**

Please take the summons in the above O.A.No.312 of 2022 filed by the Applicant for the Recovery of Money of **Rs.23,32,801/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Paper Publication in **"VAARTHA"** Telugu Edition News Paper in **"HYDERABAD"** Edition and posted the matter on 10.02.2023.
You are here by require to appear on 10.02.2023 at 10.30 AM at Debts Recovery Tribunal-II, Ist Floor, Triverni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that, in case of Default the Application will be heard and determined in your absence.
*Given under my hand and seal of this Tribunal on this day of 20th, December, 2022.*
(By Order of the Court)
**Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that, my Client **SRI PAVAN REDDY,** S/o. Sri Bal Reddy, has intended to purchase the Plot No. 95, Adm 261 Sq.Yards or 218.22 Sq.Mts, in Sy.No. 39, situated at Pocharam Village, under Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist, T.S, for a valuable sale consideration from its lawful owner Sri K.Shankar and he got the same by virtue of Registered Agreement of Sale cum General Power of Attorney bearing Document No.1605 of 2022, dated 08-02-2022 got registered in the Office of the Sub-Registrar, Narapalli,. Bounded by, **NORTH** : Plot No.76, **SOUTH:** 25' Wide Road, **EAST :** Plot No.94, **WEST :** Owners Land. If any person(s) including Government, Banks, or any other individual (s) is/are claiming any right, interest, claim or objection of whatsoever in nature for the above said transaction may contact the undersigned with in 7 (Seven) days from the date of publication of this notice. If claim or claims are not received within the period, my client shall proceed for registration of said Plot through Sale Deed. Any claim (s) or objections raised or received there after shall be deemed to have been waived or ignored and such claim(s) are not binding on me.
**G.RAM CHANDER,** Advocate
Res: H.No.SCB-07-25-004, Opp Ved Vihar, Agra Sweet House Lane, Subash Nagar Road, Trimulgherry, SECUNDERABAD-15, T.S.
**Mob:9346640227, 9948079197**

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II**
**AT : HYDERABAD**
**S.A.No. 256 OF 2022**

BETWEEN:
**S. Prabhakar Reddy S/o Late S. Malla Reddy.** ...**Appellant**
AND
**The Authorized Officer, CANARA Bank, Jai Santosh Nagar Colony (JSN Colony) Branch, and (2) Others** ...**Respondents**

To,
**Mr. K.Amarender Reddy S/o Sri K. Srinivas Reddy,** Aged about 49 Years, Occ: Business, R/o Plot No.74, Saisiddla Complex, Sainagar Colony, Nagole, Hyderabad, T.S.-500074. (Respondent No.3)
Whereas the Appellant has filed Securitization Appeal U/s. 17(1) of SRFASAI ACT, 2002 against You the Respondents No.1 to 3, to set a side the notice No.13045/22/NKK/SARFAESI/2022, Dated 19.09.2022 in respect of schedule property i.e. Plot No.25, admeasuring 200 Sq.yds, in Sy.No.57, situated at Badangpet Village, Saroornagar Mandal, Ranga Reddy District, T.S.
Please take no accordingly and you are hereby directed to appear in this Debt Recovery Tribunal-2 in Persons or by a pleader duly instructed and able to answer all material questions relating to the Appeal or who shall be accompained by some person able to answer all such question on the 27th day of February, 2023, at 10.30 O' Clocks. In the forenoon to answer the claim, and further you are hereby directed to file with in 30 days of service of this notice to file counter of your defense and to produce on the said day all documents in your possession or power upon which your defense.
TAKE notice that in default of your appearance and to file your counter the appeal will be heard and determined in your absence.
By Order the Hon'ble Debt Recovery Tribunal-II
**Sd/- JOSHI MOHAN SHARMA** Advocate
H.No.10-149/2/b, New Venkateshwara Colony, Jillelaguda (V), Balapur (M), Ranga Reddy District-097.
**Cell No.9652221014**
**COUNSEL FOR THE APPELLANT**

**IN THE COURT OF IX ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**G.O.P. NO. 2 OF 2023**

Between:
**1. Smt. G. Durga Bhavani**
**2. Baby G. Prashanthi**
**3. Master G. Ram Teja** ...**PETITIONERS**
AND
**All Concerned** ...**RESPONDENTS**

TO
All Concerned
TAKE notice that (1) Smt. G. Durga Bhavani, (2) Baby G. Prashanthi and (3) Master G. Ram Teja have filed the above O.P. seeking permission to sell 2/3rd undivided share of Baby G. Prashanthi and Master G. Ram Teja in agrl, Land adm. 2-05 acres in Sy.No.360A of Rajapur Village and Mandal, Mahaboob Nagar and also to transfer 2/3rd undivided share in 150 Sq.yards of UDS at H.No.17-1-386/1/55, on plot No.55, Keshava Nagar Colony, Saidabad, Hyderabad.
NOW the above case stands posted to 02.03.2023 for objections, if any. AS such if any person has got any objection in respect of the above properties and or matter, is required to be present before the Hon'ble Court on 02.03.2023 at 10.30 A.M. Otherwise the matter will be proceeded further.
(BY ORDER OF THE COURT)
**M. KESHAVA RAO,** Advocate
H.No.1-5-817/3, Road No.3B, New Maruthi Nagar, Kothapet, Hyderabad-500060. Mobile: **9246536476**

**IN THE COURT OF THE I ADDL DISTRICT JUDGE: R.R. DISTRICT AT : L.B. NAGAR**
**O.S. No. 1202 of 2022**

Between:
**Smt. Putta Manemma (Died per Lrs) & Others** ...**Plaintiffs**
AND
**Smt. Nathi Bai Soni & Others** ...**Defendants**

To
**1.Smt. Anandi Devi** W/o S.P.Loya R/o H.No.14-2-358, Razzakpura, Hyderabad.
**2.M. Madhusudhan Rao** S/o Late M. Jalaya Naidu, R/o H.No.1-10-124, Ashok Nagar, Hyderabad.
Please take notice that the above mention O.S.No.1202 of 2022 filed by the Plaintiffs against Defendants for seeking Declaration of title and Recovery of Possession and Mandatory Injunction on the file of the I Addl District Judge R.R.District, at L.B. Nagar and the matter is posted for your Appearance on 09.03.2023 at 10.30 A.M before the above said Court. Therefore you are directed to appear on the said date and time either in person or through Authorized Advocate, else the matter will be decided as per the material available on records.
(BY ORDER OF THE COURT)
**Sd/- D. SANGAPPA,** Advocate
Flat No.102, Saibalaji Residency, Plot Nos.61 & 62, NFC Colony, BandlagudaJagir Village, Gandipet (M), R.R. District

## విద్యుత్ సిబ్బందికి అందరూ సహకరించాలి

### -క్షేత్ర స్థాయి పరిశీలనలో విద్యుత్ ఎడి రవి కుమార్



రంగాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఎడి రవి కుమార్

**నందిగామ జనవరి 28,ప్రభాతవార్త :**
విద్యుత్ సమస్యను పరిష్కరించే క్రమంలో వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని విద్యుత్ ఎడి రవి కుమార్ అన్నారు. శనివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలనలో పర్యటించారు. గత కొన్నెళ్లుగా విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ ఎడి ముందు ఈ ప్రాంత వాసులు గోడు వినిపించారు. గ్రామీణ ప్రాంతాలలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఎఈ శ్రీధర్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పని చేస్తున్నారని చెప్పారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని నాణ్యత లోపించిన వైర్లను తొలగించడమే కాకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కరెంటు వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎవరైన నిబంధనలను అతిక్రమించి విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిశీలనలో ఎడి వెంట సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు కల్వకొలు శేఖర్ గౌడ్, నవాబ్ పేట శ్రీనివాస్, తోట మహేందర్, నాగుల మల్లేష్, రైతులు, తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**పరిగి జనవరి28,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగి మండలం చిట్యాల గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారని సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ, గ్రామపంచాయతీ నూతన భవనాలు ,పార్కులు ,నర్సరీలు, అనేక పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఖాయమని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం అరవింద్ రావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు, ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ మాజీ మహిళాధ్యక్షురాలి మృతి

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్‌సి

**పెద్దేముల్, జనవరి 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర రత్నమ్మ శుక్రవారం మృతిచెందారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని వారి నివాసానికి ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి వెళ్ళి రత్నమ్మ మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రత్నమ్మ కుటుంబానికి బిఆర్ఎస్‌పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంఎల్‌సి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి. బలవంతురెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్‌పర్సన్ బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు ఇందూరు ప్రకాష్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, నాయకులు ఆజంఖాన్, కుమ్మరి విఠల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ అవిష్కరణ



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను అవిష్కరించిన తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి జనవరి 28, ప్రభాతవార్త;**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం బంట్వారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సూపర్‌డెంట్ సుశీల్‌కుమార్ సిండే మండల విద్యాధికారి చంద్రప్ప గార్ల చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బంట్వారం మండల టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశం, మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యుటీఎఫ్, సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని వారు పేర్కొ న్నారు, ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ఫెడరేషన్ అధ్యక్షుడు బి. కొండయ్య, మండల ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునీల, రేణుక, యాదమ్మ, మండల ఆడిట్ కన్వీనర్ సతీష్, ఎంపీడీఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ షఫీ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సిములు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, రమేష్, రాజేశ్వరి, ఖాజా, సీఆర్పీ నర్సింలు, వెంకట్‌రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

### -అధ్యక్షులు తిరుపతయ్య, మడిగే శ్రీనివాస్

**బొంరాస్‌పేట్, జనవరి28, ప్రభాతవార్త :**
దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో సోమవారం ఉదయం 11:30 గంటలకు ముదిరాజ్‌ల అత్మీయ సమ్మేలనం నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షులు తిరుపతయ్య, మడిగే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి అశీస్సులతో సమ్మేలనము ఉంటుంది కావున దుద్యాల్ మండలంతో పాటు మిగత మండలాలకు చెందిన ముదిరాజ్‌లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు సింహాద్రి, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నివేదన పాదయాత్రకు విశేష స్పందన : ప్రశాంత్‌రెడ్డి

**యాచారం, జనవరి 28 ప్రభాతవార్త**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర శనివారం ఏడవ రోజు మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో కొనసాగింది. యాత్ర సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌళిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ప్రగతి నివేదన యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం సుమారు రూ. 10.40 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన సుమారు 241 మందికి వివిధ రకాల పెన్షన్ల కోసం ప్రతి నెలా రూ. 5.26 లక్షలు, రైతుబంధు పథకం ద్వారా సుమారు 671 మంది రైతులకు దాదాపు రూ. 83.32 లక్షలు, రైతుభీమా పథకంతో 11 మంది రైతులకు రూ. 55 లక్షలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో సుమారు 64 మందికి రూ. 51.50 లక్షలు, 62 మందికి కెసిఆర్ కిట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, ఇదే విషయమై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తహసీల్దార్, ఆర్ఐలతో స్వయంగా మాట్లాడారని, అధికారులు స్వయంగా గ్రామానికి వచ్చి అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించారన్నారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, సీసీ రోడ్లు,



గ్రామపంచాయితీ కార్మికులతో మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయితీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బండ మీది కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప, కొత్తపల్లి ఎంపిటిసి సమతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, నాయకులు రాజునాయక్, బ ంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

## డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



విద్యార్థులకు ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో కలిసి స్టడి మెటిరియల్ అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్, బండవెల్కిచర్ల, కుస్మసముద్రం, ఇప్పపల్లి ,కుల్కచర్ల తదితర పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడి మెటిరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారి ఎదుగుదలకు విద్య ఎంత అవసరమో అందులో ఉత్తీర్ణత సాధించడం కూడా అంతే అవసరమని అందుకు సహకారం అందించేది బిఎమ్ ఆర్ ఫౌండేషన్ ద్వారఅందిస్తున్న స్టడి మెటిరియల్ అని ఆయన తెలిపారు. గతంలో విద్యార్థులకు 11 పేపర్లు ఉండేవని ప్రస్తుతం ప్రభుత్వం వాటిని 6 పేపర్లుగా మార్చిందని విద్యార్థులు గ్రహించి చదువుకోవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షలకు కేవలం 70రోజులకు మంచి లేదని స్టడి మెటిరియల్ ద్వార ప్రతిరోజు 2గంటలు చదివితే అనుకున్న పలితాలు సాదించవచ్చుని తెలిపారు. ఈ స్టడి మెటిరియల్ నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఉన్నత చదువులు చదివిన అద్యాపకులచే ప్రత్యేకంగా తీర్చిదిద్దబడిందని ఖచ్చితంగా ఇది విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించాలని అందుకనుగునంగా సహకారం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విద్యార్థులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేప్పే పాఠ్యాంశాలను శ్రద్దగా విని ఆకళింపు చేసుకోవాలని క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను నేర్చుకున్నప్పుడే భావి తరాలకు మనం విజ్ఞానాన్ని అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో పాటు ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఆయా పాఠశాలల సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్, జడ్‌పిటిసి రాందాస్‌నాయక్, కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రాంలాల్, బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, ఎమ్ఇఒ అబీబ్ ఆహ్మద్, మాజి ఎంపిటిసిలు, సర్పంచులు నాయకులు మొగులయ్య, వెంకటయ్య, కుల్కచర్ల రైతుమిత్ర సంఘం అధ్యక్షుడు ఏదుల సత్యయ్య, తదితర టిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాలకు ఎంతో మేలు

## -ఈ-శ్రమ్ కార్డు నమోదుకు అనూహ్య స్పందన

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్‌ఫంక్షన్‌హాలులో శనివారం బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈ-శ్రమ్ కార్డు నమోదు శిభిరం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమానికి కార్మికుల నుంచి విశేష స్పందన వచ్చి ంది. దాదాపు వెయ్యిమంది దాకా అసంఘటిత రంగ కార్మికులు వచ్చి ఈ- శ్రమ్ కార్డు కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. బిజెపి నాయకులు పలు కౌంటర్లు ఏర్పాటు చేసి కార్మికుల ఆధార్‌తో నమోదు చేయించారు. ఈ-శ్రమ్ కార్డుతో కలిగే ప్రయోజనాలను నాయకులు వివరించారు. భవననిర్మాణరంగ కార్మికులు, కూలీలు, ఆటోడ్రైవర్లు, దుకాణాల్లో పని చేసే కూలీలు తదితరులు పెద్ద సంఖ్యలో వచ్చి నమోదు చేసుకున్నారని వారికి కార్డులు రాగానే పంపిణీ చేస్తామని హనుమాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సీబీఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు సోమసాని రమేశ్, గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డి, పల్లె మధుసూదన్‌గౌడ్, చుక్కల రవిశంకర్, కెఎల్‌జి ప్రసాద్, అజయ్‌యాదవ్, పడిగెం వీరేశం, సిద్ది రాజు, అనిల్, లంబ పవన్, సురేంద్ర, పల్లె శివ, బిల్లా ప్రవీణ్, సాయిప్రసాద్, వీరారెడ్డి, మోటె మధు, వాలీంటర్లు పాల్గొన్నారు.



శివారెడ్డిగూడలో ఈ-శ్రమ్ కార్డుల నమోదు ప్రారంభిస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి

## నేడు ఎన్ఎఫ్‌సీ హౌసింగ్‌సొసైటీ ఎన్నికలు

### -పోటీలో 13 మంది అభ్యర్థులు

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఎన్ఎఫ్‌సీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (టిబి-162) ఎన్నికలు ఆదివారం జరుగుతున్నాయి. మొత్తం 14 మంది నామినేషన్లు వేయగా ఒకరు ఏకగ్రీవం కావడంతో పోటీలో 13 మంది బరిలో నిలిచారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఉద్యోగుల హౌసింగ్ సహకార సొసైటీ మేనేజి ంగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు మేడ్చల్ జిల్లా సహకారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి. నాగలింగచారీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. సొసైటీలో మొత్తం 9 మంది డైరెక్టర్లను ఎన్నుకోనుండగా జనరల్ కేటగిరికి 6, మహిళ-2, ఎస్‌సీ/ఎస్‌టీలకు 1 చొప్పున స్థానాలను రిజర్వు చేశారు. సొసైటీలో మొత్తం 2,863 మంది ఓటర్లు ఉండగా వీరిలో 2,460 మంది పురుషులు, 403 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మలాలీ టిఎస్‌హెచ్‌బికాలనీ, ఆనందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఎస్‌సీ/ఎస్‌టీ స్థానంలో బి. లక్ష్మణ్‌నాయక్ ఒకరే నామినేషన్ వేయగా ఏకగ్రీవం అయ్యారు. మహిళాకేటగిరిలోని 2 స్థానాలకు గాను కొమ్మగోని రమాదేవి, పి. పద్మావతి, బి. అరుణదేవి, కె. లతలు పోటీలో ఉన్నారు. జనరల్ కేటగిరిలోని 6 స్థానాలకు గాను బొక్క ప్రభాకర్‌రెడ్డి, వి.బి. వెంకటనారాయణ, ఆల్వ వీరారెడ్డి, బి. రూప్‌చ ంద్, వసంతరావు, కనపాల జక్కయ్య, ధరావత్ నీమా, బి. సోమయ్య, చెట్ల రాజులు పోటీలో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్, మౌలాలి హౌసింగ్‌బోర్డు ప్రాంతా ల్లో ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలిపి ఓట్లు వేయాలని గత కొన్ని రోజులుగా ప్రచారం చేస్తున్నారు. కాగా ఆదివారం పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## డాక్టర్ హనుమంత్‌రావుకు శుభాకాంక్షలు

**మేడ్చల్, జనవరి 28. ప్రభాతవార్త ః**
పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన స్వీకార్ ఉప్‌కార్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ హనుమంత్ రావుకు మేడ్చల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు.



డాక్టర్ హనుమంత్‌రావును కలిసిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్

## గురుకుల్‌లో స్టేడియం నిర్మించేందుకు కృషి



ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానాన్ని పరిశీలిస్తున్న శాట్స్ చైర్మన్ అంజనేయగౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో మినిస్టేడియం నిర్మించేందుకు కృషి చేస్తామని రా ష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థ మైదానాన్ని శనివారం ఆయన సందర్శించారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు ఆయన గురుకుల్‌ను పరిశీలించి నిర్వహణ క్రీడలపై చర్చించారు. క్రీడాకారుల కోసం మిని స్టేడియం, వాకి ంగ్‌ట్రాక్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శాట్స్‌చైర్మన్ అంజనేయగౌడ్ మాట్లాడుతూ స్టేడియం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రజిని, సుబ్బయ్య, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, కందకట్ల మాధవరెడ్డి, బబ్బురి శ్రీనివాస్, ఎండి. సిరాజ్, నాగేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాల పనులు చేపట్టేందుకు పరిశీలన



**నాగారం జనవరి 28,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీలోని దాయరకుంట నుండి చర్లపల్లి వరకు గల నాల పనులు చేపట్టేందుకు శనివారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కమిషనర్ వాణిరెడ్డి, హెచ్ఎండిఎ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎండిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, శ్రీనివాస్ గౌడ్, కౌకుంట్ల అనంతరెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు కొమురెల్లి సుధాకర్ రెడ్డి, గూడూరు ఆంజనేయులు గౌడ్, మోకు జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని పరిరక్షించాలి : శివయ్య స్వామి



భక్తజనులతో శివయ్యస్వామి

**శంకర్‌పల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు ధర్మాన్ని పరిరక్షించేందుకు నడుంబిగించాలని యానగొంది సూర్యనంది క్షేత్రం మహయోగిని రూపరహిత అహింస యేగశ్వర వీరధర్మ జమాత(మాణికేశ్వరి మాత) ఆశ్రమ కార్యదర్శి శివయ్య స్వామి తెలిపారు. కొత్తపల్లి గ్రామంలోని మాణికేశ్వరి మాత ఆలయ 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీమహాగాయత్రి యజ్ఞం, అమ్మవారి పాద పుజ, భజన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... ధర్మం నశిస్తున్నది కావున భక్తజనులందరూ ధర్మం కోసం కృషి చేయాలన్నారు. భక్తిని పెంపొందించుకుంటే భగవంతుడు ఎల్లవేళలా కాపాడుతాడన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే నైతిక విలువలను, భక్తి భావం, సంస్కృతి సాంప్రదాయాలను నేర్పాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యదర్శి హరిశంకర్, అర్చకులు లింగం, ఆంజనేయులు, కోశాధికారి విశ్వంచారి, సలహాదారులు మాణిక్యం, గౌరవ అధ్యక్షులు లింగారెడ్డి, దారం నర్సింలు, ప్రభు తదితరులు ఉన్నారు. అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై మొక్కలు తీర్చుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి

**శంకర్‌పల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మణిగార్డెన్‌లో శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రైతుల కోసం కృషి చేస్తూ రైతుబాంధవుడుగా మిగిలిపోతాడన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టాడని గుర్తు చేశారు. రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాడని కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి కొండంత అండని, నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పోవాలని సూచించారు. పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపునిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజునాయక్, సర్పంచులు పొడవు శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాసన్నగారి రాఘవేందర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, హన్మం త్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, నరసింహ, ఒగ్గు అంజయ్య, లక్ష్మణ్, దశరథ్ ఉన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, జనవరి28, ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా పిఆర్‌టీయు అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐఈఆర్‌పి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఈఆర్‌పి సంఘం పిఆర్‌టీయులో భాగమేనని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయు నాయకులు వెంకటగిరి, యాదయ్య, హరిచందర్, ఐఈఆర్‌పి రాష్ట్ర నాయకులు గంగమ్మ, జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రియాంక, వీరమణి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు మరువలేనివి : శేరి రాంరెడ్డి

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త;**
దాతల సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టి అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆయన అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కామునిపల్లి గ్రామానికి చెందిన కీర్తి శేషులు కె. నరసింహరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సమీప భంధువు కె. జనార్ధన్‌రెడ్డి రోగులకు అవసరమైన 20,000విలువచేసే వీల్‌చైర్, బెడ్, మంచం కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్‌కు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో వివిద రూపాల్లో పేదలకు సహయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తుండటం వుభ పరిణామమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, వార్డు మెంబర్ గజ్జి వెంకటయ్య, కృష్ణారెడ్డి, బిచ్చన్న, లొడ్డ నర్సిములు, వైద్య సిబ్బంది ,స్టాఫ్‌నర్స్ సాజన్, ఆయా యాదమ్మ పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : చైర్మన్

### వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలం పరిశీలన



**నాగారం జనవరి28,ప్రభాతవార్త :**
మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8,9వ వార్డులలో శనివారం జలమండలి అధికారులతో కలిసి మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులకు స్థలాన్ని పరిశీలించారు. వార్డు ప్రజలకు మంచినీరు సరఫరా అంతరాయం జరగకుండా 9లక్షల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకును నిర్మించాలని జలమండలి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, డిఈ రఘు, జిఎం. శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం నాగరాజు, కౌన్సిలర్లు, నాయకులు, కొమిరెల్లి, సుధాకర్ రెడ్డి, కౌకుంట్ల కృష్ణారెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**కుల్కచర్ల, జనవరి28, ప్రభాతవార్త;** పేదల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని చాపలగూడెం గ్రామంలో అకస్మికంగా మరణించిన గుంటి నర్సమ్మ అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్థుల ద్వార విషయం తెలుసుకున్న ఆయన అందుబాటులో లేకపోవడంతో ట్రస్ట్ సభ్యుల ద్వార ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఇబ్బందులకు గురి అయ్యే సమయంలో వారిని ఆదుకోవడమే లక్ష్యంగా కెఎస్ఆర్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మున్ముందు మరికొన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించిందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చాపలగూడెం సర్పంచ్ గండి లక్ష్మణ్, మాజి సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, వెంకటయ్య, నర్సిములు, నర్సయ్య, బిచ్చయ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.